చెరువులకు చేరుతున్న దేవాదుల జలాలు

కాల్వలో చెత్తను తొలగిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, అక్టోబర్ 1: స్టేషన్‌ఘన్‌పూర్‌లోని దేవాదుల రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో కాల్వ ద్వారా చెన్నూరు రిజర్వాయర్‌కు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాల్వలో పెరిగిన చెట్లు, చెత్తను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తొలగించారు. మండలంలోని చెరువులకు నీరు వెళ్లేందుకు కాల్వ మధ్యలో ఓటీలు లేవు. దీంతో ఒక్కో చెరువును నింపాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో వారం రోజులుగా మాధాపురం ఊర చెరువు నుంచి ధర్మాపురం ఊర చెరువుకు వచ్చే కాల్వలను బీఆర్ఎస్ నాయకులు, రైతులు బాగు చేస్తున్నారు. ఈ సందర్భంగా అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచనల మేరకు గ్రామాల్లో చెరువులు నింపేందుకు నడుం బిగించినట్టు తెలిపారు. ధర్మాపురం ఊర చెరువు నిండితే అక్కడి నుంచి దేవరుప్పుల గుడి చెరువుకు నీరందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ రెడ్యా, జాటోత్ లింగ్యా, చిత్తలూరు నాగన్న, దొపాటి సుధాకర్, ఎడెల్లి వెంకన్న, నూకల భిక్షపతి, కన్నబోయిన యాకయ్య, నీల రాజన్న పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నర్మెట, అక్టోబర్ 1: గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వినాయక గార్డెన్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్లం మహిపాల్‌రెడ్డి, ఎంఈవో ఐలయ్య మాట్లాడుతూ 15 మంది ఉపాధ్యాయులను సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరవింద్‌చౌదరి, సెక్టోరియల్ అధికారి తోటరాజు, డాక్టర్ కల్నల్ భిక్షపతి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, అంజనేయచారి, కేశవరావు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పండుగ సెలవుల్లో తరగతులు నిర్వహించొద్దు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1 : దసరా సెలవుల్లో విద్యా సంస్థల్లో తరగతులు నిర్వహించరాదని, సర్కారు ఆదేశాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ధిక్కరిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి ఎంఈవో కొమురయ్య అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలు సంజీవరెడ్డి, శ్రీధర్, సతీశ్‌రెడ్డి, మల్లేశం, జోసఫ్, సరళ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంధ కళాకారులకు ఆర్థిక సాయం అందిస్తున్న దాతలు

ఆంధ కళాకారులకు ఆర్థిక సాయం

పాలకుర్తి,అక్టోబర్ 1: మండల కేంద్రానికి చెందిన ఆంధ కళాకార సోదరులు మారోజు భీష్మాచారి, మారోజు శంకరాచారికి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకుడు విశ్వనాథుల పుష్పగిరి దాతల సహకారంతో మంగళవారం చేయూతనందించారు. వీరి జీవన స్థితిగతులపై పాలకుర్తికి చెందిన కవి, డాక్టర్ రాపోలు సత్యనారాయణ రాసిన కథనాలు పలు పత్రికల్లో ప్రచురితం కావడంతో పుష్పగిరి స్పందించారు. ఈ నేపథ్యంలో మంగళవారం వీరి ఇంటికి వచ్చి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో ఆర్థిక సాయం అందజేశారు. దాతలు తేజ డైమండ్స్ అధినేత వంగాల శ్రీనివాస్, మదనపల్లి భాస్కరాచారి(రాయలసీమ), ఎంఎన్ ఆచార్య, కందుకూరి రమేశ్ ఆచారి, గడియారం నాగరాజు, అడ్వకేట్ కమ్మరి హరికృష్ణ, మారోజు భీష్మాచారి సౌజన్యంతో ప్రతి నెల ఆర్థిక సాయం అందిస్తామని, వారి పిల్లల చదువులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి వీరికి కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
★I, KANTHA RAO VINAYAK RAO GANTI S/o GANTI VINAYAKA RAO, R/o. H.No. 5-10-135, Kishanpura, Hanamkonda, Hanumakonda-506001., Telangana, India have changed my name to KANTHA RAO GANTI and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, GANTI RAVI KUMAR KANTHA RAO S/o KANTHA RAO GANTI, R/o. H.No. 5-10-135, Kishanpura, Hanamkonda, Hanumakonda-506001., Telangana, India have changed my name to RAVI KUMAR GANTI and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★ I Potireddy Ravinder (old Name), H.No. 8-2-70/43A. Writer Basthi, Gollagudem, kothagudem Bhadradri kothagudem-507101, Telangana, India,have changed my name Potireddy Ravinder Reddy to Pothireddy Ravindar Reddy (New name), S/o Potireddy Papi Reddy.
NTW-000

CHANGE OF NAME
★I Potireddy ShriLata W/o Pothireddy Ravindar Reddy (old Name) H.No. 8-2-70/43A. Writer Basthi Gollagudem, kothagudem, Bhadradri kothagudem-507101, Telangana, India, have changed my name Potireddy ShriLata to Pothireddy Sri Latha W/o Pothireddy Ravindar Reddy (New Name).
NTW-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జనగామలో బతుకమ్మలతో మహిళా ఉపాధ్యాయులు

కొన్నె పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

లింగాలఘనపురంలోని కేజీబీవీలో..

ముందస్తు బతుకమ్మ, దసరా సంబురాలు

జిల్లాలోని విద్యాలయాలు, కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు

కోమల్ల పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

దేవరుప్పులలో బతుకమ్మ ఆడుతున్న మహిళాఉద్యోగులు

జనగామ చౌరస్తా/బచ్చన్నపేట/ లింగాలఘనపురం/ రఘునాథపల్లి/ దేవరుప్పుల/ తరిగొప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబర్ 1: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి తంగేడు, గునుగు, గుమ్మడి, బంతి పూలతో బతుకమ్మలను పేర్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు వెల్లివిరిసేలా ఆట-పాటలతో నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్, శ్రీ అరబిందో హైస్కూల్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ మరియ జోసెఫ్, ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. కొన్నె, బచ్చన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు బాలికిషన్, వెంకట్‌రెడ్డి నేతృత్వంలో విద్యార్థులు ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, పావని, సరిత, అపరంజిత పాల్గొన్నారు. లింగాలఘనపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎంఈవో పడాల విష్ణుమూర్తి, హెచ్ఎం మార్త, ఉమ, జ్యోతిర్మయి, స్వరూపారాణి, అంగన్‌వాడీ టీచర్లు కొడితాల రాణి, ఓడపెల్లి విజయలక్ష్మి, సావిత్రి, ఇందిర పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలం కోమల్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. చిన్నారులు పాటలతోపాటు నృత్యం చేశారు. ప్రధానోపాధ్యాయులు జాన్ సుందర్‌రావు, ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, మాధవి, అన్నపూర్ణ, సురేశ్, పుష్ప పాల్గొన్నారు. దేవరుప్పులలో మండల వైద్యాధికారి పూజ నేతృత్వంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు బతుకమ్మ ఆడారు. సూపర్‌వైజర్ దయామణి, ఏఎన్ఎం వసంత, సుజన, సరిత, కోమల,జ్యోతి, పద్మశ్రీ, శిరీష, శ్రీలక్ష్మి, జసిక, ఆశ కార్యకర్తలు జ్యోతి, స్వప్న, అనిత, పుష్ప, శైలజ, మంజుల, శారద, సరిత, యాదలక్ష్మి పాల్గొన్నారు. బాలయేసు ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ రహదారిపై బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఆడిపాడారు. తరిగొప్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు బతుకమ్మ ఆడారు. పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి ఎంఈవో కొమురయ్య రావణవధ నిర్వహించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో వార్డెన్ నిర్మలతో కలిసి బతుకమ్మ సంబురాలు చేశారు.

దేవరుప్పులలో హైవేపై బతుకమ్మలతో విద్యార్థినులు

చాగల్ జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు

తరిగొప్పులలోని ప్రభుత్వ పాఠశాలలో ..

డీఈవో రాముకు సన్మానం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 1 : టీచర్స్ డేను పురస్కరించుకొని జిల్లా కేంద్రలోని కెమిస్ట్ భవన్‌లో మంగళవారం శ్రీ అరబిందో మదర్ యోగా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి రామును ఓయూ విశ్రాంత ఆచార్యుడు తాటికొండ వెంకట్రాజయ్య సన్మానించారు. బెస్ట్ డీఈవో అవార్డును ప్రదానం చేశారు. అనంతరం రాము మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.

రామును సన్మానిస్తున్న వెంకట్రాజయ్య

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

చెక్కులను అందిస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

రఘునాథపల్లి అక్టోబర్ 1: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో 79 మందికి రూ.79.9 లక్షలు, సీఎంఆర్ఎఫ్‌లో 13 మంది లబ్ధిదారులకు రూ.4 లక్షల 36 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన ఐదుగురి కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున రూ. 25 లక్షలు అందించారు. అనంతరం కడియం కావ్య, శ్రీహరి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 3 నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్ల కోసం ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ మెహ్సిన్, ఎంపీడీవో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ రాహుల్, డీటీ శంకర్, ఆర్ఐలు శ్రీనివాస్‌రావు, శరత్‌చంద్ర, మండల సర్వేయర్ మహేందర్, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, నాయకులు మారుజోడు రాంబాబు, నామాల బుచ్చయ్య, దేవేందర్‌రెడ్డి, లోనె శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తనిధి కేంద్రానికి ప్రతిఒక్కరూ సహకరించాలి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న గోపాల్‌రావు

జనగామ, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ) : ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచూ రక్తదానం చేయాలని జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోని రక్తనిధి కేంద్రంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గోపాల్‌రావు మాట్లాడుతూ రక్తనిధి కేంద్రాన్ని బలోపేతం చేయాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, యువకులు సహకరించాలని కోరారు. రక్తదానం చేస్తే శరీరంలో శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన తెలిపారు. రక్తనిధి అధికారి కరుణాకర్‌రాజు మాట్లాడుతూ వివిధ సంస్థల నుంచి దాతల ద్వారా 31 యూనిట్ల రక్తం సేకరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్, ఆర్ఎంఓ లక్ష్మీనారాయణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సంగీత, రెడ్‌క్రాస్ జనగామ సొసైటీ చైర్మన్ లవకుమార్‌రెడ్డి, లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ గుప్తా పాల్గొన్నారు.

క్రిష్ణాజిగూడెం ఏనె నుంచి అక్రమంగా మట్టి తరలింపు

తహసీల్దార్‌కు వివరిస్తున్న గ్రామస్తులు

చిల్పూరు,అక్టోబర్ 1 : మండలంలోని కృష్ణాజిగూడెం ఏనె నుంచి సోమవారం అర్ధరాత్రి కొందరు నాలుగు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అర్ధరాత్రి కొందరు టిప్పర్లలో మట్టిని తరలిస్తుండగా స్థానికులు గమనించి అడ్డుకున్నారు. మంగళవారం స్థానిక తాహసీల్దార్ సర్వతికి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సాదం రాజేందర్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా కృష్ణాజిగూడెం నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారని తెలిపారు. దీంతో ఖనిజ సంపద అన్యాక్రాంతవుతుందని వివరించారు. దీనిపై తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ అక్రమంగా మట్టి తరలింపుపై మైనింగ్, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సాదం రవి, కొత్తగొల్ల భీమన్న వడ్లకొండ యాదగిరి, పుట్ట రాజశేఖర్‌రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి క్రాంతి కుమార్, కోతి మురళి, కుంచాల రాజు, బైరగోని రామచంద్రం, సాధం రాజమల్లు, కొమురయ్య పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 1 : జిల్లాలో పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు అర్హులైన ఎస్సీ విద్యార్థులు తొలుత ఈ-పాస్ ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీలో తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి బీ విక్రమ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్ఎస్సీ మెమో లేదా హాల్ టికెట్ నంబర్, ఆధార్ కార్డుతో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలు సరిగా ఉన్న విద్యార్థులకు ఐడీ నంబర్ జనరేట్ అవుతుందని సూచించారు. దీంతో మీ సేవ కేంద్రం ద్వారా విద్యార్థులు బయోమెట్రిక్ వివరాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనంతరం అప్లికేషన్ ఐడీ నంబర్‌ను సంబంధిత కళాశాలలో అందజేసి మిగతా అప్లికేషన్‌ను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

జఫర్‌గఢ్, అక్టోబర్ 1 : మండలంలోని తమ్మడపల్లి(ఐ)కి చెందిన రడపాక దివాకర్ ఎండు గంజాయి తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగరం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా బైక్ పై వస్తున్న వ్యక్తిని పోలీసులు ఆపగా, బైక్ వదిలి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అతడిని విచారించగా రడపాక దివాకర్ అని తెలిపాడన్నారు. నిందితుడి వద్ద 250 గ్రాముల ఎండు గంజాయి లభించిందని ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. గంజాయి, బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని దివాకర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

'సమయపాలన పాటించకపోగా అసత్య ప్రకటనలు'

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1 : చిల్పూరు మండలం పల్లగుట్టలోని వడ్లగూడెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత శనివారం ఉదయం 9.35 గంటలు దాటినా పాఠశాలకు ఉపాధ్యాయులు రాలేదని, దీంతో విద్యార్థులే స్వీపర్లుగా మారి పాఠశాలను శుభ్రం చేశారని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బొంకూరి మహేశ్ అన్నారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారికి తాము సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. అయినా యూటీఎఫ్ నాయకులు తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదని తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జీడి మోష అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్ మాట్లాడారు. మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులున్నచోట కొందరు సమయపాలన పాటించడం లేదన్నారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు కలకోటి అఖిల్, చాగంటి రమేశ్, బొంకూరి ప్రవీణ్, గుగ్గిళ్ల ప్రదీప్, బొంకూరి ఆదిత్య పాల్గొన్నారు.

'హైడ్రా' పేర పేదల ఇళ్లు కూల్చడం అన్యాయం : తమ్మినేని

సభలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్ర

జనగామ చౌరస్తా, అక్టోబర్ 1 : 'హైడ్రా' పేర హైదరాబాద్ నగరంలో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చడం అన్యాయమని, దీనిని ఆపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ సంగరి కాలనీ వద్ద ఇటీవల మృతి చెందిన మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభను సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. తమ్మినేని మాట్లాడుతూ పేదల పక్షపాతి, కమ్యూనిస్టుల ముద్దుబిడ్డగా శ్రీనివాస్ కీర్తి గడించారని కొనియాడారు. జిల్లాలో జరిగిన అనేక భూ పోరాటాలు, ఇళ్ల స్థలాల పంపిణీ, విద్య, వైద్యం, సాగునీరు, దళిత-గిరిజనుల సమస్యలపై శ్రీనివాస్ ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నదని విమర్శించారు. కోటీశ్వరులైన పెద్దలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూకబ్జాకోరులు, అక్రమార్కులను వదిలేసి పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూలుస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు సారంపల్లి వాసుదేవరెడ్డి, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సీపీఐ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు చక్రపాణి, మల్లారెడ్డి, స్కైలాబ్ బాబు, వైద్యులు పీ సుగుణాకర్‌రాజు, రాజమౌళి, కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, మల్లిగారి రాజు, బూడిద గోపి, జోగు ప్రకాశ్, అహల్య పాల్గొన్నారు.

వయోవృద్ధులకు అండగా ఉండాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ రూరల్, అక్టోబర్ 1 : వయోవృద్ధుల యోగక్షేమాలు, వారి పోషణను వారసులు చూసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని శామీర్‌పేటలో కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడారు. వయోవృద్ధుల చట్టం-2007 ప్రకారం ఇందులోని అంశాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు తమ ఆస్తులను వారసులకు అప్పగించాక సరిగా చూసుకోవాలని, ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే బాధితులు ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు జయంతి, సరిత, రవీందర్ గౌడ్, వసంత, కమిటీ సభ్యులు కన్న పరశురాములు, రుద్రమదేవి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటపాటలతో పూర్వవిద్య

లింగాలఘనపురం, అక్టోబర్ 1 : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా చిన్నారులకు పూర్వవిద్యను అందిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హంసమ్మ అన్నారు. మండలంలోని సిరిపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షర స్వీకారం జరిపించారు. హంసమ్మ మాట్లాడుతూ కంతి సంధ్య-భాస్కర్ దంపతుల కూతురు ఆద్య, బొడ్డు ఉపేంద్ర-కరుణాకర్ కుమారుడు లోకేశ్‌కు అన్న ప్రాసన చేపట్టామన్నారు. వీరు చిన్నారులకు పలకలను కొనుగోలు చేసి అందించారని ఆమె వివరించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు మంగ, మహేశ్వరి పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్లకు శిక్షణ శిబిరం

తరిగొప్పుల, అక్టోబర్ 1: మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి నేతృత్వంలో మల్టీపర్పస్ వర్కర్లకు మంగళవారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో పైపులైన్ల లీకేజీ, ఇతర మరమ్మతు పనులు చేయాలని కోరారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మాలతి, మిషన్ భగీరథ ఏఈఈ నాగరాజు, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

హర్షవర్ధన్

ఎడ్ల సింధు

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1 : జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు మండలంలోని విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 18న కరీంనగర్ జిల్లా కురిక్యాలలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపికలో స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్, చిల్పూర్ మండలం రాజవరం జడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదవుచున్న ఎడ్ల సింధు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. డిసెంబర్ 1 నుంచి బీహార్ రాష్ట్రంలోని గయలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని ఎంఈవోలు గోవర్ధన్, కొమురయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్